

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

ఏలూరు జిల్లా
పశ్చిమ
గోదావరి జిల్లా

గురువారం,13 నవంబర్ 2025

8 పేజీలు


# రాష్ట్రంలో 3 లక్షల నిరుపేదల నూతన గృహప్రవేశాలు

### – గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి



**నూజివీడు,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో 3 లక్షల నిరుపేదల నూతన గృహప్రవేశాలలో 'మన ఇల్లు – మన గౌరవం' కార్యక్రమంలోగా భాగంగా నూజివీడు పట్టణం 25వ వార్డ్ గాంధీ నగర్‌లోని లబ్ధిదారు తురకా అంకమ్మ గృహ ప్రవేశ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి బుధవారం పాల్గొన్నారు. గృహ ప్రవేశం అనంతరం కుటుంబ సభ్యులతో గృహ ప్రవేశ పూజలో కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం లబ్ధిదారు దంపతులకు నూతన వస్త్రములను కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఒక్కరోజే 3 లక్షల నిరుపేదల ఇళ్ల గృహప్రవేశాల కార్యక్రమం నిర్వహిస్తున్నది, దీనిలో భాగంగా జిల్లాలో బుధవారం ఒక్కరోజే 15,024 నూతన గృహములకు గృహ ప్రవేశం కార్యక్రమం జరుగుతున్నదన్నారు. ప్రతీ నియోజక వర్గంలోను గృహప్రవేశ కార్యక్రమం జరిగిందన్నారు. కొత్తగా గృహములు మంజూరైన లబ్దిదారులకు మంజూరు పత్రములుకూడా అందించే కార్యక్రమము ఈసభలలోజరుగుతుం దన్నారు. క్రొత్తగాఇండ్లుమంజూరుకొరకులబ్ధిదారుల రిజిస్ట్రేషన్ ప్రక్రియకూడాసంబంధిత గ్రామ సచివాల యముల నందు జరుపబడుచున్నదని కలెక్టర్ తెలియ జేసారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ రామినేని త్రివేణి దుర్గ ,వైస్‌చైర్మన్ పగడాల సత్య నారాయణ, నూజివీడు సబ్‌కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, మునిసిపల్ కమీషనర్ పేరయ్య,గృహ నిర్మాణశాఖ పీడీ సత్య నారాయణ, స్థానిక కౌన్సిలర్ పాదం సీతాదేవి, తహ సీల్దార్,పట్టానప్రముఖులుజగదీశ్,గోళ్లదుర్గాదేవి, సత్యనారాయణ, కృష్ణకుమారి,కామేష్, పాల్గొన్నారు.

# ప.గో.జిల్లాలో సామూహిక గృహప్రవేశాలు

### – పాల్గొన్న అధికారులు,ప్రజాప్రతినిధులు – 6,600 గృహ నిర్మాణాలు పూర్తి

**ఆకివీడు,మేజర్‌న్యూస్ :** అర్హులైన ప్రతిఒక్కరికి సొంత ఇంటి కలసాకారానికి ప్రభుత్వంకృషి చేస్తున్నదని,అర్హులైన లబ్ధిదారులు పిఎంఏవై 2.0 పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.నేడు రాష్ట్రవ్యాప్తంగా నూతన గృహప్రవేశాలను రాష్ట్ర ముఖ్యమంత్రిచే నిర్వహించిన సందర్భంగాఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని జిల్లాలోని ఉండి నియోజకవర్గం ఆకివీడు మండలం కుప్పనపూడి గ్రామం తాళ్లకోడు లేఔట్ లో జిల్లా గృహ నిర్మాణ సంస్థ ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్య అతిథిగా పాల్గొని,నూతన గృహ ప్రవేశాల లబ్ధిదారులకుఇంటితాళాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర పభుత్వాలు ఇల్లు లేని పేద వారికి ఇల్లు మంజూరు చేయాలనే ఉద్దేశ్యంతో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద గృహ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందిస్తున్నదన్నారు. గృహ నిర్మాణాల కొరకు నవంబర్ 30 వరకు కేంద్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందని,అర్హులైన



లబ్ధిదారు లు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. జిల్లాలో పిఎంఏవై 1.0కింద ఇప్పటి వరకు పూర్తి అయిన 6,600 గృహాలకు గృహ ప్రవేశ కార్యక్రమం పూర్తి చేసుకోవడం జరిగిందని, నేడు 100 ఇళ్ల గృహప్రవేశాలను నిర్వహించడం జరిగిందన్నారు. ఇంకా ఇల్లు లేని వారిని పిఎంఏవై 2.0 ద్వారా గుర్తించి 595 గృహాలు మంజూరు ఉత్తర్వులు అంద జేస్తున్నామన్నారు. గ్రామీణప్రాంతాలలో హౌసింగ్‌శాఖ ద్వారా ఇల్లు లేని అర్హులను గుర్తించి దరఖాస్తులు చేయించే కార్యక్రమం

- తరువాయి 2లో..

## మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణతో

# పేదలకు తీవ్ర నష్టం

### – ప.గో.జిల్లా వైసీపీ అధ్యక్షులు ముదునూరి ప్రసాదరాజు



**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాలలను ప్రైవేటు సంస్థలకు ధారా దత్తం చేయటంవల్ల పేద ప్రజానీకానికి తీవ్రనష్టం జరుగుతుందని వైయస్సార్‌పార్టీ జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాదరాజు అన్నారు. బుధవారం ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ స్థానిక వైసిపి కార్యాలయం సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు భారీ నిరసన ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ కార్యాలయం దగ్గర ముదునూరి ప్రసాద్ రాజు మాట్లాడుతూ పేద ప్రజలు వైద్యానికి ఇబ్బంది పడకుండా కార్పొరేట్ తరహాలో ప్రభుత్వంఆధ్వర్యంలో మెడికల్ కళాశాలలో నిర్మించేందుకు అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కేంద్రం దగ్గర అనుమతి తీసుకువచ్చారని

- తరువాయి 2లో..

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు నిరసనగా వైసిపి ఆందోళన

### – వైద్య వ్యవస్థను జగన్ అందుబాటులోకి తేస్తే నిర్వీర్యం చేసిన చంద్రబాబు
### – వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు దూలం నాగేశ్వరరావు

**కైకలూరు,మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ చేయటంపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం కార్యక్రమంలో భాగంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు దూలం నాగేశ్వరరావు (డిఎన్ఆర్) ప్రజా ఉద్యమం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా కైకలూరు సంత మార్కెట్ వద్ద దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలతో ఘన నివాళులు అర్పించారు. వైయస్సార్ కాంగ్రెస్ రాష్ట్ర ఈసీ సభ్యులుమేధావులు ఫారంకార్యదర్శి సిఎబివిరావు,పార్టీ నాయకులు,





కార్యకర్తలు, అభిమానులు, విద్యార్థులతో కలిసి కైకలూరు తాసిల్దార్ కార్యాలయం వద్దకు ర్యాలీగా వెళ్లి వినతి పత్రాన్ని అందించారు. ఈసందర్భంగా డిఎన్ఆర్ మాట్లాడుతూ

- తరువాయి 2లో..

# గ్లోబల్ సపోర్ట్ ఆర్గనైజేషన్‌చే 650 కిలోల బియ్యం పంపిణీ

### – వృద్ధాశ్రమానికి,అనాధ శరణాలయానికి, కుష్టు రోగుల కాలనీకి వితరణ





**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** గ్లోబల్ సపోర్ట్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు త్రికళ చెన్నా జీవన సంధ్య వృద్ధాశ్రమానికి 200 కిలోల బియ్యాన్ని, లార్డ్ ఆఫ్ లైఫ్ అనాథ శరణాలయానికి 150 కిలోల బియ్యాన్ని, నిడదవోలు లెప్రసీ కాలనీకి 300 కిలోల బియ్యాన్ని అందజేశారు. 650 కిలోల బియ్యానికి విరాళం ఇచ్చినందుకు దాతవాణికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు త్రికళ, ట్రస్టి చెన్నా జనార్ధన్‌రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.వృద్ధులు, పిల్లలు నిరాశ్రయులను చూసుకున్నందుకు బ్రహ్మాజీ, కేశవవర్మ, మైఖేల్,రమణకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు.దాతలు సేవాకార్యక్రమాలు నిర్వహించ డానికి గ్లోబల్ సపోర్ట్ ఆర్గనైజేషన్ మొబైల్ – 9133304555 ను సంప్రదించవచ్చని త్రికళ తెలిపారు.

# కూటమి ప్రభుత్వంతో పేదవాడి సొంతింటి కల సాకారం

– 3 లక్షల ఇళ్లు నిర్మించి పేదలకు అందజేసిన కూటమి ప్రభుత్వం



పెనుగొండ, మేజర్ న్యూస్ : పేద ప్రజల కల ఇల్లు కట్టుకోవడం ఆ కలను సాకారం చేసింది కూటమి ప్రభుత్వం.కూటమి ప్రభుత్వం చారిత్రాత్మకమైన అడుగులు వేస్తోందని పితాని సత్యనారాయణ తనయుడు యువ నాయకులు పితాని వెంకట్ పేర్కొన్నారు.2029 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి స్వంత ఇల్లు కల్పించడం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం" అని ఆయన అన్నారు.జూన్ 2024లో కూటమి ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిన తరువాత పదిహేడునెలల్లో రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 3,00,192 ఇళ్లు నిర్మించి పేదలకు అందజేయడం ప్రభుత్వం సంకల్పబలానికి నిదర్శనమని వెంకట్ వివరించారు.ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రతి గ్రామంలో గృహ నిర్మాణాలు వేగంగా పూర్తి చేస్తోంది.ఇళ్లతో పాటు నీటి, విద్యుత్, రహదారి, మురుగు కాలువ వంటి ప్రాథమిక సదుపాయాలు కూడా కల్పిస్తున్నాం" అని చెప్పారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నక్క శ్యామలా సోనీ, నియోజకవర్గ పరిశీలకుడు రుద్రరాజు వెంకట్రామరాజు, మండల రెవెన్యూ అధికారి జి.అనిత కుమారి,మండల అభివృద్ధి అధికారి డి.సూర్యనారాయణమూర్తి, హౌసింగ్ సహాయ ఇంజనీరు జి. లక్ష్మితో పాటు ప్రభుత్వ అధికారులు, తెలుగుదేశం పార్టీ, జనసేన, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు గ్రామ ప్రజలు భారీగా హాజరయ్యారు.

# మంత్రి పార్ధసారధి ఆదేశాలతో పలు గ్రామాలలో గృహప్రవేశాలు

– టిడిపి మండల అధ్యక్షులు వేణు వెల్లడి



ఆగిరిపల్లి,మేజర్ న్యూస్: రాష్ట్రంలో నిరుపేదల నూతన గృహప్రవేశాలలో మన ఇల్లు – మన గౌరవం ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారథి ఆదేశాల మేరకు ఆగిరిపల్లి మండలంలోని చొప్పరమెట్ల, నెక్కలం గొల్లగూడెం తదితర గ్రామాలలో బుధవారం కూటమి నాయకులు బాజా, భజంత్రీలు,వేద పండితులతో వైభవంగా గృహ ప్రవేశాలు కార్యక్రమం ఘనంగా నిర్వహించినట్లు మండల టీడీపీ అధ్యక్షులు నక్కనబోయిన వేణు తెలిపారు. గృహ ప్రవేశం అనంతరం కుటుంబ సభ్యులతో గృహ ప్రవేశ పూజలో నాయకులు పాల్గొని,అనంతరం లబ్ధిదారు దంపతులకు నూతన వస్త్రములను,పళ్ళు అందజేశారు. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేణు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఒక్కరోజే 3 లక్షల నిరుపేదల ఇళ్ల గృహప్రవేశాల కార్యక్రమం నిర్వహిస్తున్నదని దీనిలో భాగంగా జిల్లాలో ఈ ఒక్కరోజే 15 వేలకు పైగా నూతన గృహములకు గృహ ప్రవేశం కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్న దన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బి భార్గవి,మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి కొల్లిపర సాంబశివరావు, బొద్దనపల్లి పిఏసిఎస్ చైర్మన్ నలజాల హరిబాబు, సర్పంచ్ కూరాకుల ఊర్మిళ, మాజీ సర్పంచ్‌లు మురళి,నరదల సాంబశివరావు తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మద్దిలో శ్రీ స్వామివారికి లక్ష తమలపాకులతో లక్షార్చన



జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ : మండలంలోని గుర్వాయిగూడెంలో శ్రీ మద్ది ఆంజనేయ స్వామివారి దేవస్థానంలో కార్తీక మాస మహోత్సవాలు సందర్భంగా బుధవారం ఉదయం 9 గంటలకు శ్రీ స్వామివారి కి లక్ష తమలపాకులతో లక్షార్చన ఆలయ అర్చకులు వేద పండితులు,ఋత్విక్కులు చే అత్యంత వైభవంగా జరిగింది ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు ఈరోజు మధ్యాహ్నం 5 గంటల వరకు దేవస్థానంకు వివిధ సేవలు రూపేణా రూ. 1,99,154లు సమకూరింది. నిత్య అన్నదాన సత్రం నందు సుమారు 1651 భక్తులకు ఉచిత అన్న ప్రసాద వితరణ జరుపబడింది. దేవస్థానం నందు ప్రతి శనివారం పంచామృత అభిషేకములు,ప్రతి ఆదివారం హనుమద్ హెూమాలు,అనంతరం శ్రీ సువర్చల హనుమద్ కళ్యాణం,ప్రతి సోమవారం లక్ష తమలపాకుల పూజ,ప్రతి బుధవారం లక్ష పుష్పార్చన జరుగునని,ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొనదలచిన వారు దేవస్థానం నందు సంప్రదించ వలసిందిగా ఆలయ సహాయ కమిషనర్ కార్యనిర్వాహణ అధికారిణి ఆర్.వి.చందన తెలిపారు.

# నూరు శాతం మధ్యాహ్న భోజన పథకం వినియోగించుకోవాలి

– విద్యార్థులకు ఆహార కమిషన్ సభ్యులు లక్ష్మీ రెడ్డి సూచన



భీమడోలు,మేజర్ న్యూస్: పాఠశాల విద్యార్థులు నూరు శాతం మధ్యాహ్న భోజన పథకం సేవలను వినియోగించుకునే విధంగా కృషి చేయాలని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు లక్ష్మీ రెడ్డి కోరారు. ఆయన భీమడోలు మండలంలో బుధవారం పర్యటించారు.ఈ సందర్భంగా సూరప్పగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని జె.ఎం.ఎం. పురం ఆవాస ప్రాంతంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను, భీమడోలు హైస్కూల్ ను సందర్శించారు. మధ్యాహ్న భోజన పథకం అమలుతీరును పరిశీలించారు. నిల్వలను తనిఖీలు చేసారు. పదార్థాల నాణ్యతను పరిశీలించే క్రమంలో వాటిని రుచి చూశారు. విద్యార్థులతో, మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీ నిర్వాహకులతో, ఉపాధ్యాయులతో వేరువేరుగా సమావేశమయ్యారు. వారి అభిప్రాయాలను ,సూచనలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మధ్యాహ్నం భోజన పథకం నిబంధనలకు అనుగుణంగా, నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ, విద్యార్థులకు ఆసక్తి కలిగేలా పదార్థాలను తయారుచేయాలని సూచించారు. కార్యక్రమంలో విద్యాశాఖ జిల్లా అధికారులు వెంకటప్పయ్య, కుమార్, మండల విద్యాధికారులు శ్రీనివాసరావు ,భాస్కర కుమార్ ,అరుణకుమార్ ,సివిల్ సప్లై మరియు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## ప.గో.జిల్లాలో సామూహిక గృహప్రవేశాలు

మొదటిపేజి తరువాయి

చేస్తామన్నారు. ఇళ్ల మంజూరు కొరకు గ్రామ సచివాలయంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్ల ద్వారా ఈనెల30లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా గృహ నిర్మాణశాఖ అధికారి జి.పిచ్చయ్య, డిఈ పి.శివరామ రాజు, ఏఈలు కె.నాగేంద్ర, ఎమ్.ఎస్ అభితేజ్, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ కె.శ్రీనివాసరావు, కుప్పనపూడి గ్రామ సర్పంచ్ ముత్యాల అనురాధ, ఇంచార్జి తహసిల్దార్ ఫరూక్, ఆకివీడు ఎక్స్ ఏఎంసీ చైర్మన్ మోతుపల్లి ప్రసాద్, ఉండి నియోజకవర్గం జెఎస్పి ఇంచార్జ్ జుత్తుగ నాగరాజు, ఎంపీపీ కటారి జయలక్ష్మి, ఎంపీటీసీ బంటుమిల్లి పుణ్యవతి,నగర పంచాయతీ చైర్మన్ జె.హైమావతి, ఏఎంసీ చైర్మన్ బొల్లా వెంకట్రావు, టిడిపి నాయకులు మద్దిశెట్టి త్రిమూర్తులు, బిజెపి నాయకులు కట్ రెడ్డి ఏడుకొండలు, కూటమి నాయకులు జున్ను గోపిరాజు, బండి కొండ, వెలగపల్లి అప్పులు,కోపల్లి సాయిబాబు, అల్లాడి బాలాజీ, ఎంవీఎస్ నాగమణి, పిల్లా బాబులు,గంధం ఉమా, ముత్యాల శివయ్య,గృహ నిర్మాణ శాఖ డిఈ, ఏఈలు, కాలనీ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణతో పేదలకు తీవ్ర నష్టం

మొదటిపేజి తరువాయి

అన్నారు.ఆకళాశాలలో నిర్మాణంలో ఉండగా ప్రభుత్వం మారిందని,కూటమి అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రభుత్వం బాధ్యతను విస్మరించి ప్రైవేటు సంస్థలకు దారా దత్తం జీవో విడుదల చేసిందన్నారు. ప్రైవేటు సంస్థల ఆధ్వర్యంలో మెడికల్ కళాశాలలోని ఏర్పాటు చేస్తే పేదలకు ఉచిత వైద్యం అనేది అందనంత దూరం వెళ్ళిపోతుందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా స్పందించి మెడికల్ కళాశాలలను ప్రభుత్వం పూర్తిచేయాలని కోరారు. అనంతరం ఆర్డీవో దాసిరాజుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బర్రెశ్రీ వెంకట రమణ, పలువురు ప్రజా ప్రతినిధులు, వైసీపీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు నిరసనగా వైసిపి ఆందోళన

మొదటిపేజి తరువాయి

స్వతంత్రం వచ్చిన దగ్గర నుండి జగనన్న పరిపాలన వచ్చేంతవరకు రాష్ట్రానికి 12 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు మాత్రమే అని ప్రజలు గుర్తించాలని,పేద విద్యార్థులు వైద్య విద్యను అభ్యసించాలి, పేదవారికి మల్టీ స్పెషాలిటీ వైద్య సేవలు చేరువ చేయాలనే ధ్యేయంతో రాజకీయ లబ్ధిని ఆశించకుండా జగనన్న 17 మెడికల్ కాలేజీలను రాష్ట్రానికి కేంద్రప్రభుత్వంనుండి తీసుకువచ్చా రని గుర్తు చేశారు. 2019 వరకు ఆంధ్రప్రదేశ్‌లో 12 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఉండగా జిల్లాకు ఒక మెడికల్ కాలేజ్ నిర్మించి అన్ని రకాల సదుపాయాలతో ప్రజలకు విద్య వైద్యం చేరువయ్యేలా జగన్మోహన్ రెడ్డి కృషి చేశారని, కానీ నేటి కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేసి పేద విద్యార్థులకు వైద్య విద్య అందకుండా కుట్ర చేస్తుందని అన్నారు.పీపీపీ పేరుతో 10మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాన్ని విరమించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజక వర్గ,మండల, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు అభిమానులు వేలాదిగా పాల్గొని ఈ కార్యక్రమానికి మద్దతు తెలిపారు.

## క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ ఆడుతున్న టెన్నిస్ ప్లేయర్స్



పాలకొల్లు ,మేజర్ న్యూస్: కాస్మో కల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఆధ్వర్య ంలో 8వ తేదీ నుండి జరుగుతున్న సిహెచ్ బుద్ధ అవతారం రాజు మెమో రియల్ ఆల్ ఇండియా సీనియర్ ర్యాంకింగ్ టెన్నిస్ పోటీలు బుధ వారం నరసాపురంలోని ఆఫీసర్స్ క్లబ్ ఆవరణలో ఉన్న రెండు కోర్టులలోను, పాలకొల్లు టౌన్ హాల్ కోర్టులోను, కాస్మో కల్చర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ కోర్టులోను సింగిల్స్ డబల్ విభాగాలలో క్వార్టర్ ఫైనల్ మ్యాచ్లు ముమ్మరంగా జరిగినట్లు ఆర్గనైజింగ్ సెక్రటరీ గొట్టిముక్కల బాలరాజు విలేకర్లకు తెలిపారు. గురువారం సెమీఫైనల్ మ్యాచ్లు జరుగుతాయని, శుక్రవారం 45,55,65,70 విభాగాలలో ఫైనల్ మ్యాచ్లు జరుగు తాయని అనంతరం బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమం కల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నవరణలో జరుగుతుందని, ఈ కార్యక్రమానికి కాస్మో కల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ అధ్యక్షుడు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు అధ్యక్షతన ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే ముదునూరి ప్రసాద్ రాజు, నరసాపురం టిడిపి ఇన్చార్జ్ పోత్తూరు రామరాజు, పాలకొల్లు ఏఎంసీ చైర్మన్ కోడి విజయభాస్కర్ ఇతర ప్రముఖులు పాల్గొంటారన్నారు.

# రోగులకు,విద్యార్థులకు వసుధ ఫౌండేషన్ సేవలు ఆదర్శనీయం



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** పేద రోగులకు పేద విద్యార్థులకు వసుధ ఫౌండేషన్ అందిస్తున్న ఆర్థిక సహకారం ఎంతో ఆదర్శనీయమని కాస్మోకల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీభగవాన్ రాజు అన్నారు. కాస్మో క్లబ్ వద్ద బుధవారం జరిగిన కార్యక్రమంలో నలుగురు పేద రోగులకు వసుధ ఫౌండేషన్ ద్వారా మంజూరు చేసిన రూ.40వేల ఆర్థిక సహాయాన్ని జాతీయ స్థాయి టెన్నిస్ క్రీడాకారులచే బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా గాంధీ భగవాన్ రాజు మాట్లాడుతూ వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట్రామరాజు మన జిల్లాలోనూ రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా ఇతర రాష్ట్రాల్లో కూడా పేద రోగులకు పేద విద్యార్థులకు ఆర్థికంగా చేయూతనిస్తూ అండగా నిలవడం ఎంతో గొప్ప సేవా కార్యక్రమం అన్నారు.వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట్రామరాజుకు తెలియపరిచి ఫౌండేషన్ ద్వారా పేద రోగులకు సాయం అందించేలా నిరంతరం కృషి చేస్తున్న వసుధ ఫౌండేషన్ కన్వీనర్ పెనుమత్స బుద్ధరాజును గాంధీ భగవాన్ రాజు ప్రత్యేకంగా అభినందించారు. జాతీయస్థాయి టెన్నిస్ క్రీడాకారుడు,అనకాపల్లి ఏఎంఏఎల్ కాలేజ్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ వివిఎస్ నాయుడు, మరొక జాతీయస్థాయి టెన్నిస్ క్రీడాకారుడు రాధాకృష్ణ ప్రసంగించారు.వసుధ ఫౌండేషన్ ద్వారా వడ్లవాని పాలెం గ్రామానికి చెందిన సాగిరాజు బేబీకి రూ. 10వేలు, చింతపల్లి గ్రామానికి చెందిన తుంటి వెంకటేశ్వరరావు కు రూ.10వేలు, కృష్ణాజిల్లా మాట్లం గ్రామానికి చెందిన టి.లక్ష్మికి రూ.10వేలు, పాతపాడు గ్రామానికి చెందిన కే వెంకన్నకు రూ. 10వేలు అందజేశారు. ఆర్థికసాయం అందుకున్న రోగులంతా వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట్రామరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకొల్లు క్షత్రియ పరిషత్ అధ్యక్షులు చేకూరి సూరిబాబు,జాతీయస్థాయి టెన్నిస్ టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గొట్టుముక్కల బూన్ రాజు, వసుధ ఫౌండేషన్ కన్వీనర్ పెనుమత్స బుద్ధరాజు, కలిదిండి గణపతిరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఔషధాల సంశ్లేషణ ప్రాముఖ్యతపై విద్యార్థులక అవగాహన




**ఏలూరు,మేజర్ న్యూస్ :** స్థానిక సర్ సి.ఆర్. రెడ్డి పి.జి. కళాశాలలో పిజి కెమిస్ట్రీ విభాగం, ఐ.క్యూ.ఏ.సి. సంయుక్తంగా అతిధి ఉపన్యాసం కెమిస్ట్రీ విద్యార్థిని విద్యార్థులకు బుధవారం నిర్వహించారు. డా.మెరుగు శాంత కుమారి, అసిస్టెంట్ ప్రొఫెసర్ కెమిస్ట్రీ విభాగము, ఆర్ట్స్ కళాశాల, రాజమహేంద్రవరం వారు ఔషధాల సంశ్లేషణలో హెటెరో సైక్లిక్ కాంపోండ్స్ ప్రాముఖ్యత'అనే అంశం పై ప్రసంగించారు. దైనందిన కార్యక్రమంలో మెడిసిన్ (డ్రగ్) ఆవశ్యకత, ఆరోగ్య పరిరక్షణ తద్వారా జీవన ప్రమాణాన్ని పెంపొందించడంలో హెటెరో సైక్లిక్ సమ్మేళనాలు – మందులు ఎంతగానో ఉపయోగపడతాయని వివివరించారు. వివిధ రకాల హెటెరో సైక్లిక్ సమ్మేళనాలు వాటి నుంచి ఉత్పన్నమయ్యే మెడిసిన్ ,వివిధ రకాల వృక్షజాతులలో ఉన్న మెడిసిన్ ను శాస్త్రీయంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పిజి కళాశాల కరస్పాండెంట్ కానాల శ్రీనివాసరావు, డైరెక్టర్ డా. వి.ఆర్.ఎస్. బాబు యలమర్తి,కెమిస్ట్రీ విభాగాధిపతి డా.జి.రాము,అధ్యాపకులు డా.బి.ఎస్.ఎన్.మూర్తి,పి ప్రవీణ్ కుమార్,వై రజని,టి లక్ష్మీ ప్రియాంక విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలబాలికల దాహార్తి తీర్చేందుకు రూ.10వేలు విరాళం



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** మండలంలోని కోడిగుడెం గ్రామం మండల ప్రజా పరిషత్ పాఠశాల నందు గత కొంత కాలం నుండి ఆర్ఓ ప్లాంట్ పని చేయక పాఠశాల బాల బాలికలు తాగునీటికి తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అయితే గ్రామానికి చెందిన న్యాయవాది బాతుల వేణు ప్లాంట్ రిపేరి,ప్లాట్ఫారం నిర్మాణం నిమిత్తం 10వేల రూపాయలు చెక్కును పాఠశాల ప్రధానో పాధ్యాయులు గెడ్డం దేవానందరావుకు అందించారు. ఈ క్రమంలో రవి, త్రిమూర్తులు, బాలకృష్ణ, పాఠశాల సిబ్బంది ఉన్నారు.

# సీనియర్ పాత్రికేయులు కొట్టి రామంకు ప్రెస్ క్లబ్ సభ్యుల పరామర్శ



**– రూ.7వేలు ఆర్థిక సాయం అందజేత**

**పోడూరు,మేజర్ న్యూస్ :**పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం వేడంగి గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు కొట్టి రామం ఇటీవల ఇంటి వద్ద ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడ్డారు. ఈవిషయం తెలుసుకున్న పోడూరు మండల ప్రెస్ క్లబ్ కార్యవర్గం కొట్టి రామం ను బుధవారం పరామర్శించింది. అలాగే ప్రెస్ క్లబ్ తరపున ఆయనకు రూ.7 వేల ఆర్థిక సాయం అందజేశారు. రామం కొద్దిరోజుల కిందట వేడంగి గ్రామంలో తన ఇంటి వద్ద ప్రమాదవశాత్తు కింద పడిపోయారు. దీంతో ఆయన తలకు తీవ్రగాయం కావడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఆయనను చికిత్స నిమిత్తం హుటాహుటీన పాలకొల్లులోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అనంతరం అక్కడ వైద్యులు సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం రామంను విజయవాడ గవర్నమెంట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కోలుకున్న అనంతరం నాలుగు రోజుల కిందట ఆయన స్వగ్రామానికి విచ్చేశారు.

పోడూరు మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మానుకొండ అంజిబాబు,గౌరవ అధ్యక్షులు బి.చిట్టిబాబు,సీనియర్ పాత్రికేయులు కుడిపూడి నరసింహారావు, కాకర వెంకటేశ్వరరావు,పి వసంత్,టి శేఖర్,జి.విజయకుమార్ రామంను ఆయన నివాసంలో కలిసి యోగక్షేమాలు తెలుసు కున్నారు. చికిత్స అనంతరం ఆసుపత్రి నుంచి ఇంటికి చేరుకున్న రామం అత్యంత త్వరగా పూర్తి స్థాయిలో కోలుకుని సీనియర్ పాత్రికేయునిగా వార్తల సేకరణలో మరింత చురుగ్గా సేవలు అందించాలని పోడూరు ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు ఆకాంక్షించారు.

## 27నుండి చిన్న వెంకన్న అంతరాలయ దర్శనం పునర్దర్శనం



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** కరోనా సమయములో అంతరాలయ ప్రవేశ దర్శనం రద్దు చేసినారు. కరోనా తగ్గిన తరువాత తిరిగి అన్ని దేవాలయాల్లో అంతరాలయ దర్శనాలు ప్రారంభించిన! ప్రముఖ పుణ్యక్షేత్రమైన చిన్న వెంకన్న ఆలయంలో ప్రారంభించక పోవడంతో వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు చరవాణి,లిఖిత పూర్వకంగా ముఖ మండపము నుండి అంతరాలయము నుండి శ్రీస్వామివారి దర్శనమును కోరుకుంటున్నారు. సదరు భక్తుల కోరిక ను పరిశీలించి ఈనెల 27వ తేదీ నుండి ముఖ మండపము, అంతరాలయ ప్రవేశ దర్శనము ఏర్పాటు చేయుటకు భక్తుల రద్దీని అనుచరించి లఘు దర్శనము గావించుటకు నిర్ణయము తీసుకోవడమైనదని ఆలయ ఈఓఎన్వివిఎస్ ఎన్ మూర్తి తెలిపారు. భక్తులు గమనించి శ్రీవారి అంతరాలయ దర్శనభాగ్యాన్ని పొందగలరని తెలియపరచడమైనది.

## అవినీతికి పాల్పడితే సహించేదే లేదు



**కైకలూరు,మేజర్ న్యూస్,** ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్" కైకలూరు బ్రాంచ్ నందు, "విజిలెన్స్ వారోత్సవాలు నిర్వహించారు. రీజనల్ మేనేజర్ గుడివాడ రీజియన్ డి.పాపయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అక్టోబర్ 31 సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా, దేశంలోని ప్రతి కార్యాలయంలో' విజిలెన్స్ వారోత్సవాల' నిర్వహణ జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు ఎవరైనా లంచం అడిగితే, విజిలెన్స్ కార్యాలయం సిబ్బందికి తెలిపారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ కైకలూరు బ్రాంచ్ నందు ఖాతాదారులకు అనేక రకాలైన సేవలు అందించబడుతున్నాయని, వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఓడి గుడివాడ రీజియన్ , సిహెచ్. చంద్రశేఖర్ ,స్థానిక బ్రాంచ్ మేనేజర్ కె.రమేష్ ,సిబ్బంది సుజిత, భార్గవి, రాకేష్ , గోల్డ్ స్మిత్, నానాజీ ,స్థానిక బ్రాంచ్ ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

## గృహప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభించిన కూటమి నాయకులు



**కైకలూరు,మేజర్ న్యూస్ :** రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో శాసనసభ్యులు కామినేని శ్రీనివాసరావు ప్రోత్సాహంతో ఈరోజు రాష్ట్రంలో చేపడుతున్న మూడు లక్షల గృహప్రవేశ మహోత్సవంలో భాగంగా వేమవరప్పాడు గ్రామంలో నూతనగృహప్రవేశ కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన కూటమి నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించాలని సంకల్పంతో అందరికీ ఇల్లు పథకాన్ని అమలు చేస్తుందని ఈ పథకం ద్వారా వేలాది కుటుంబాలు సొంత గృహ స్వప్నాన్ని సాకారం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ శాసనమండలి సభ్యులు కమ్మిలి విటల్ రావు.మంగినేని రామకృష్ణ.వీరమల్లు నరసింహారావు,బొమ్మన బోయిన విజయలక్ష్మి. త్రినాధ్ రాజు.పూల రామ చంద్ర రావు, పోలవరపు లక్ష్మీరాణి, భీముడు, గృహ నిర్మాణ డి ఈ ,జనసేన నియోజకవర్గ నాయకులు కొల్లు బాబి,ఏఈ అధికారులు కూటమి నాయకులు సమక్షంలో లబ్ధిదారులకు తాళాలు అందించారు

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి ర్యాలీ






– మాజీ మంత్రి శ్రీరంగనాథ రాజు నేతృత్వంలో నిరసన

**పోడూరు,మేజర్ న్యూస్** : ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ రద్దు చేయాలంటూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం పోడూరు మండలం తూర్పు పాలెం క్యాంపస్ కార్యాలయము నుండి ఆచంట ర్యాలీగా బయలుదేరి తహసీల్దార్ కార్యాలయంకు వెళ్లగా ఆచంటలో అధికారులు ఎవ్వరు అందుబాటులో లేకపోవడం చాలా బాధాకరమైన విషయం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డినాయకత్వంలో మెడికల్ కాలేజీలను తీసుకువస్తే కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరించాలని తీసుకున్న నిర్ణయాన్ని ప్రజల అభిప్రాయాలను రిప్రజెంటేషన్ రూపంలో తెలియజేయడానికి వస్తే ఎమ్మార్వో ఆఫీస్ లో ఉన్నత అధికారులు ఎవ్వరు లేకపోవడం చాలా దురదృష్టకరమని అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పూలపల్లి దగ్గులూరు వద్దమెడికల్ కాలేజీకి 60 ఎకరాల భూసేకరణ చేసి చిన్న సన్నకారుల నుంచి ప్రభుత్వం మెడికల్ కాలేజీలు కడతామని హామీ ఇచ్చి భూసేకరణ చేస్తే దానిని ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడం చాలా బాధాకరమన్నారు. పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు అక్టోబర్ 10వ తేదీ నుండి నవంబర్ 22 వరకు నియోజకవర్గంలో 60వేల సంతకాల సేకరణ కొన సాగుతుందని తెలిపారు. నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలు,రెవిన్యూ అధికారులకు వినతిపత్రాల సమర్పణ, ప్రజా ఉద్యమంలో భాగంగా కోటి సంతకాల సేకరణ, ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలలో అవగాహన కల్పన జరుగుతుందని తెలిపారు. ఈ నెలలో జిల్లా కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహించనున్నామని,23న నియోజకవర్గాల్లో సేకరించిన సంతకాలను జిల్లా కేంద్రాలకు,24న జిల్లా కేంద్రాల నుండిపార్టీ కేంద్రకార్యాలయానికి సంతకాల పత్రాలు అందజేయనున్నామని చెప్పారు. అనంతరం గవర్నర్‌కి కోటి సంతకాల పత్రాలను నివేదన రూపంలో అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమానికి నియోజవర్గ పరిశీలకులు మండల ఖండవెల్లి వాసు ఎంపీపీ కర్రీ వాసిరెడ్డి,సబ్బితి సుమంగళి మండల పార్టీ కన్వీనర్లు గూడూరి దేవేంద్రుడు, పిల్లినాగన్న జక్కం చెట్టిచంటినల్లిమెల్లి బాబిరెడ్డి కోట సరోజినీ వెంకటేశ్వరరావు సుంకర సీతారాం పోతుముడి రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# పేదవారి సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

– రాష్ట్ర విప్ బొలిశెట్టి శ్రీనివాస్



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:** ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలోని పేదవారి సొంత ఇంటి కలను నిజం చేసేందుకు ప్రధానమంత్రి గ్రామీణ ఆవాస్ యోజన పథకం నడుం బిగించిందని రాష్ట్ర విప్,శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఆయన పెంటపాడు మండలం చింతపల్లి గ్రామంలో ఆర్వో ప్లాంట్ ప్రారంభించారు. అనంతరం పి.ఎం.ఎ.జీ.వై 11 కింద 20 లక్షల రూపాయలు చింతపల్లి గ్రామానికి 5, లక్షల రూపాయలు అభివృద్ధి పనులు మొత్తం 25 లక్షల రూపాయలు వ్యయంతో చింతపల్లి గ్రామాన్ని అభివృద్ధి పనులకు ప్రారంభం చారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ది పొందిన వారితో అయినా మాట్లాడారు. ప్రభుత్వం చే లబ్ది పొందిన లబ్ధిదారులు ప్రభుత్వ పథకాలను మరికొంతమందికి అందే విధంగా కూటమి ప్రభుత్వ పనితీరును తెలియచెప్పాలని ఆయన కోరారు. ప్రభుత్వ చేసిన సహాయాన్ని మనమే పది మందికి తెలియచెప్పాలని, తద్వారా మరికొందరికి లబ్ది చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చాపల రమేష్,, పుల్లా బాబి, పాలూరి వెంకటేశ్వరరావు, మద్దాల మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య శిబిరాన్ని పరిశీలించిన విప్ నాయకర్



**నరసాపురం, మేజర్ న్యూస్:** స్థానికఅంబేద్కర్ భవనంలో మెప్మా ఆధ్వర్యంలో "సఖి సురక్ష హెల్త్ స్క్రీనింగ్" కార్యక్రమం మహిళలకు ప్రత్యేకంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. బుధవారం జరిగినఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్య చికిత్స నిమిత్తం ఖర్చు పెట్టలేని వారికి ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అంజయ్య,జిల్లా మత్స్యకార సంఘాల అధ్యక్షులు మైల వసంతరావు, మండల అధ్యక్షులు ఆకన చంద్రశేఖర్, పోలిశెట్టి శ్రీనివాస్, వలవల నాని, వాతాడి కనకరాజు, నిప్పులేటి తారకరామారావు, దేశనీడి గంగాధర్, నల్లూరి సూర్యనారాయణ, అడ్డాల శ్రీనివాసరావు, శ్రీరాం గణేష్, వాసు,ఇంటి మురళి, కొల్లు జయరాజు, వెన్న నరేష్, మైల రాజు,గన్నాబత్తుల దుర్గాప్రసాద్, పెమ్మాడి సుధాకర్, తదితర అధికారులు, ప్రజాప్రతినిధులు, జనసేన టిడిపి బిజెపి నాయకులు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

**దగ్గులూరు మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు వైసిపి నిరసన**






**పాలకొల్లు, మేజర్ న్యూస్:** దగ్గులూరు మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ చేయడంపై వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు నిరసనగా పెద్ద ఎత్తున బైకు ర్యాలీ నిర్వహించారు,అడవి పాలెం వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం నుండిగాంధీబొమ్మల సెంటర్ మీదుగా తాహసిల్దార్ ఆఫీసు వరకు ర్యాలీ నిర్వహించారు. రెవెన్యూ అధికారికి వినతి పత్రం సమర్పించారు, వైఎస్ఆర్సిపి పాలకొల్లు నియోజకవర్గం ఇంచార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు సారధ్యంలో జరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో దగ్గులూరు గ్రామంలో వైసీపీ పార్టీ అధికారంలో ఉండగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి నెలకొల్పిన మెడికల్ కళాశాలను ప్రైవేటుపరం చేయడం కూటమి ప్రభుత్వానికి తగదన్నారు,ప్రైవేటీకరణ వల్ల బడుగు బలహీన వర్గాలు,ప్రతిభ గల అగ్రవర్ణ పేద విద్యార్థులు డాక్టర్ చదువులకు దూరమవుతారని అన్నారు, మహిళ నాయకురాలు కర్ర జయ సరిత మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర మొత్తం మీద 17 మెడికల్ కళాశాలను తీసుకువస్తే కూటమి ప్రభుత్వం వచ్చాక వాటిని నిర్వీర్యం చేయడం తగదని ప్రజలు అన్ని గమనిస్తున్నారని ఆమె అన్నారు, ఈ కార్యక్రమంలో సీనియర్ వైసీపీ నాయకులు గుణ్ణం నాగబాబు,మాజీ డి సి ఎం ఎస్ చైర్మన్ ఎద్ల తాతాజీ, చెల్లెమ్ఆనంద ప్రకాష్, చిలుకూరి కుమార దత్తాత్రేయ వర్మ, పాలకొల్లు జడ్పీటిసి నడపన గోవిందరాజులు నాయుడు, ఉచ్చుల స్టాలిన్, మద్ద చంద్రకళ, వైసీపీ పట్టణ అధ్యక్షుడు కోరాడ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు,

# గ్రంథాలయ వారోత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ





**నరసాపురం,మేజర్ న్యూస్** : ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించే 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల గోడ పత్రికను శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్, ఆర్డిఓ దాసిరాజులు బుధవారం ఆవిష్కరించారు. ఈనెల 14న బాలల దినోత్సవంతో గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభమవుతాయని గ్రేడ్ వన్ లైబ్రేరియన్ కేజే ఎస్ ఎల్ కుమారి తెలిపారు. 15వ తేదీ పుస్తక ప్రదర్శన పత్రికా పఠనం పోటీ , వ్యాసరచన పోటీ 16వ తేదీ ప్రముఖులచే వివిధ ముఖ్యంశాల పై ప్రసంగాలు తదనంతరం క్విజ్ పోటీ17వ తేదీ కవి సమ్మేళనం, రచయి తల తోను సదస్సులు సెమినార్లు, పాటల వక్తృత్వ పోటీ, సమాజంపైఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రభావం18వ తేదీ చదరంగం పోటీ,మ్యూజికల్ చైర్స్ పోటీలు 19వ తేదీ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా సాధికారత పై చర్చ వ్యాసరచన పోటీ, క్రీడలలో మహిళల పాత్ర20వ తేదీడిజిటల్ గ్రంథాలయాల పై అవగాహన చదవడం మాకిష్టం కార్యక్రమం పై అవగాహన తో విద్యార్థులకు ఈ వారోత్సవాలు ముగుస్తాయని ముగింపు సభ లోబహుమతుల ప్రధానోత్సవ జరుగుతుందన్నారు.

ఈ వారోత్సవాలు కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు ప్రజా ప్రతినిధులుసహకార సంస్థలు పుస్తక ప్రియులు దాతలు ఎన్నా రైలు పాల్గొని గ్రంథాలయ అభివృద్ధికి సహకరించవలసిందిగాకె జె ఎస్ ఎల్ కుమారి కోరారు. ఈ కార్యక్రమంలో డా ఆరేటి అమ్మా జీ,నళిని, సుధీర్ మోహన్, సూర్యం బాబు, భట్టిప్రోలు సత్యనారాయణ గ్రంథాలయ పాఠకులుతదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి - సంక్షేమ కార్యక్రమాల్లో రాజీ పడని కూటమి ప్రభుత్వం





– మాదేపల్లిలో గృహప్రవేశాలు ప్రారంభించిన ఎమ్మెల్యే బడేటి చంటి

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** అభివృద్ధి – సంక్షేమ కార్యక్రమాల నిర్వహణలో కూటమి ప్రభుత్వం రాజీ లేనిమార్గంలో పయనిస్తోందని ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. ఇదేక్రమంలో పేదలందరికీ ఇళ్ళు నిర్మించి ఇచ్చే బాధ్యతను కూడా అంతే సమర్ధవంతంగా నిర్వహిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.స్థానిక మాదేపల్లి ఇందిరమ్మ కాలనీలో నిర్మించిన గృహాల సామూహిక గృహప్రవేశాల కార్యక్రమం లబ్దిదారుల సంతోషాల నడుమ బుధవారం అట్టహాసంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బడేటి చంటి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. అనంతరం స్వయంగా కాలనీ మొత్తం కలియ తిరిగిన ఎమ్మెల్యే చంటి అక్కడ నిర్మాణం పూర్తైన గృహాలను, కల్పించాల్సిన వసతులను స్వయంగా పరిశీలించి,తెలుసుకున్నారు. అనంతరం అధికారులకు పలుకీలకసూచనలు చేశారు.అలాగేస్థానికుల సమస్యలను సైతం అడిగి తెలుసుకుని, పరిష్కరిస్తానని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఆర్టీసి విజయవాడ జోన్–2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు,నగర మేయర్ షేక్ నూర్జహాన్‌లతో పాటూ,లబ్దిదారులతో కలిసి రిబ్బన్ కట్ చేసిన ఎమ్మెల్యే చంటి సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమాన్ని సందడి వాతావరణంలో నిర్వహించారు. వారికి ఇంటి తాళాలను అందించారు. అలాగే లబ్దిదారులైన మహిళలకు చీరలు పంపిణీ చేశారు.అనంతరం నిర్వహించినసభలో ఎమ్మెల్యే బడేటిచంటి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 17నెలల కాలంలోనే ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తూ వచ్చామన్నారు. 2019 నుండి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడమే లక్ష్యంగా ఐదేళ్ళపాటు అరాచక పాలన సాగించేసిన గత వైసిపి ప్రభుత్వం కాలనీల పేరుతో కహానీలు చెప్పుకొచ్చిందని ఆయన విమర్శించారు. జగనన్న కాలనీలతో ఊళ్ళే నిర్మిస్తున్నామని చెప్పిన నాటి వైసిపి పాలకులు ప్రజలతో పూజలు చేయించి,కొబ్బరికాయలు కొట్టించారే తప్పగృహప్రవేశాలు మాత్రం చేయించలేక పోయారని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్,ఎఎంసీ చైర్మన్ మామిళ్ళపల్లి పార్ధసారధి,నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చోడే వెంకటరత్నం, క్లస్టర్ ఇంచార్జ్ పైడి వెంకట్రావు, మాజీ చైర్మన్ డివిజన్ ఇన్చార్జి పూజారి నిరంజన్,కో – ఆప్షన్ సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబు, టిడిపి నగర కార్యదర్శి రెడ్డి నాగరాజు,డివిజన్ కో ఇన్చార్జి మాకాల రమేష్,డివిజన్ ప్రెసిడెంట్ సుంకర మురళీ,తెలుగుదేశం నాయకులు కగా శ్రీను,శివ,మురళీ, చోటు, శేఖర్, జనసేన నాయకులు బొద్ద నాగేశ్వర రావు,రాజు, బీజేపీ నాయకులు సాయి హౌసింగ్ డిఈ రామకృష్ణ, ఎఈ సురేష్ ,వివిధ హోదాలలో ఉన్న కూటమి నాయకులు పాల్గొన్నారు.

# రూ.95 లక్షల వ్యయంతో పెదలింగంపాడు వరకు రోడ్డు నిర్మాణం

– శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ధర్మరాజు,ఆప్కాబ్ చైర్మన్ గన్ని



**భీమడోలు,మేజర్ న్యూస్ :** గ్రామాభివృద్ధితో పాటు, సంక్షేమ పథకాల అమలుకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు అన్నారు.జాతీయ రహదారి నుంచి చిన్నలింగంపాడు, సాధు దిబ్బ ఆవాస ప్రాంతాల మీదుగా పెదలింగంపాడు వరకు రూ.95 లక్షల నాబార్డ్ నిధులతో నిర్మించనున్న సిసి,బీటీ రోడ్డు నిర్మాణానికి శాసనసభ్యులు బుధవారం ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులుతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ గత ఎన్నికల సందర్భంగా ఎన్నికల ప్రచారానికి పెదలింగంపాడు గ్రామానికి వచ్చిన సందర్భంగా గ్రామస్తులు సరైన రహదారి వ్యవస్థలు లేని కారణంగా ఎదుర్కొంటున్న ఇబ్బందులను తమ దృష్టికి తెచ్చారన్నారు. ఈ సందర్భంగా వారికి ఇచ్చిన హామీ మేరకు ప్రస్తుతం రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసినట్టు వివరించారు. ఈ రోడ్డు నిర్మాణం ద్వారా కొల్లేరు ప్రాంతం నుంచి ఆక్వా ఎగుమతులు,ఆక్వా అనుబంధం పరిశ్రమల ఏర్పాటు, అనుబంధాల దిగుమతుల రవాణాకు నూతనంగా నిర్మించినున్న రోడ్డు నిర్మాణం సహకరిస్తుందన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కరణం పెద్దిరాజు, పత్తి మదన్ ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# పంట కాలువలను పరిశీలించిన విప్ నాయకర్



**నర్సాపురం రూరల్,మేజర్ న్యూస్ :** ప్రభుత్వ విప్,నరసాపురం నియోజకవర్గ శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ బుధవారం మండలంలోని లక్ష్మణేశ్వరం,దర్భరేవు గ్రామాలను సందర్శించారు.ఈ సందర్భంగా ఇరిగేషన్ సంబంధిత శాఖాధికారులతో కలిసి పంట కాలువలు,పంట బోధులు నీటి వనరులను పరిశీలించారు.లక్ష్మణేశ్వరం గ్రామంలోని స్లూయిస్ గేట్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే నాయకర్ అది బ్రిటిష్ కాలం నాటి గేట్ కావడంతో తీవ్రంగా దెబ్బతిన్నదని గమనించి, సంబంధిత అధికారులను వెంటనే మరమ్మత్తు పనులు ప్రారంభించాలని ఆదేశించారు. రైతులతో సమావేశమై పంటలకు నీటి సరఫరా, కాలువల నిర్వహణపై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా డెల్టా వైస్ చైర్మన్ గుబ్బల మరాజు, జిల్లా మత్స్యకార సంఘాల అధ్యక్షులు మైల వసంతరావు, మండల అధ్యక్షులు ఆకన చంద్రశేఖర్,వలవల నాని, వాతాడి కనకరాజు, నిప్పులేటి తారక రామారావు, దేశనీడి గంగాధర్, నల్లూరి సూర్యనారాయణ, అడ్డాల శ్రీనివాసరావు, శ్రీరాం గణేష్, వాసు, ఇంటి మురళి, కొల్లు జయరాజు, వెన్న నరేష్, మైల రాజు, గన్నాబత్తుల దుర్గాప్రసాద్, పెమ్మాడి సుధాకర్, తదితర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సొంత ఇంటి కలని నెరవేర్చాం - అర్హులైన అందరికీ ఇల్లు

– శాసనసభ్యులు చిర్రి బాలరాజు వెల్లడి





**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్ :** సొంతింటి కలని నెరవేర్చాం అర్హులైన అందరికీ ఇల్లు ఇస్తాం అంటూ శాసనసభ్యులు చిర్రి బాలరాజు పేర్కొన్నారు. మన ఇల్లు –మన గౌరవం కార్యక్రమంలో భాగంగా కూటమి ప్రభుత్వంలో నిర్మించినఇళ్లగృహ ప్రవేశాలను బుధవారం తాటాకులగూడెం గ్రామంలో గంధం చిన్న వెంకటేశ్వరరావు, కుమారి దంపతుల నూతన గృహప్రవేశన్నీ జిల్లా జనసేన ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, అధికార ప్రతినిధి గడ్డమణుగు రవికుమార్, సర్పంచ్ వనమా రాంబాబు తో కలిసి శాసనసభ్యులు బాలరాజు రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. గృహంలోకి ప్రవేశించిన శాసనసభ్యులు చిర్రి బాలరాజు గృహప్రవేశ దంపతులకు నూతన వస్త్రాలను బహకరించి సీట్లను అందించి ఆశీర్వదించారు. అలాగే గ్రామంలో వీధిలో నడుస్తూ ప్రజలను పలకరిస్తూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో నివసించేందుకు వీలులేని ప్రాంతాలలో అరకొరగా ఇల్లు నిర్మాణం చేపట్టి చేతులుదులుపుకున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో 3 వేల ఇల్లు నిర్మించలేదని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 10,777 ఇల్లు మంజూరు చేసామని ఆ ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు.జీలుగుమిల్లి మండలంలో 783 ఇల్లు మంజూరు కాగా 483 ఇల్లు పూర్తి చేసుకున్నాయని మిగిలినవి వివిధ దశల్లో ఉన్నట్లు పేర్కొన్నారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా గ్రామాల్లో రహదారుల కోసం నియోజకవర్గంలో 30 కోట్లు కేటాయించగా జీలుగుమిల్లి మండలానికి 6 కోట్లను కేటాయించి సిసి రోడ్ల నిర్మాణం చేసామని అన్నారు. ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి సొసైటీ అధ్యక్షులు సరిపల్లి సత్యనారాయణ రాజు,టిడిపి మండల అధ్యక్షులు సుంకవల్లి సాయి,ఎంపీటీసీ నాలిశ్రీనివాస్,పదంవెంకటకృష్ణ,గంధం వెంకటేశ్వరరావు, బండారు అనిల్, కోలా మధు,తమ్మిన సాంబ,మేకల శ్రీను,తాసిల్దార్ ఉదయ భాస్కర్ ,ఎంపీడీవో నిఖిల్ మదు చరణ్, హౌసింగ్ డిఈ నారాయణ ప్రసాద్, విద్యుత్ శాఖ ఏఈ.నాగ శేషుడు, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో జాన్ వెస్లీ, పంచాయతీరాజ్ ఏఈ రామానుజం, ఎస్సై కాంత్ కుమార్, వీఆర్వో ఫాష, పలు శాఖల అధికారులు నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణకు వైసిపి ప్రజా ఉద్యమం





**ఏలూరు,మేజర్‌న్యూస్:** మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ఉద్యమ కార్యక్రమం స్థానిక పెరుగు చెట్టు వద్ద నుండి ఏలూరు నియోజకవర్గ వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మామిళ్ళపల్లి జయప్రకాష్ ఆధ్వర్యంలో ర్యాలీగా బయలుదేరి మండల రెవెన్యూ అధికారి వారి కార్యాలయంనకు చేరుకొని వినతి పత్రం అందించారు.

ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు గుడిదేసి శ్రీనివాస్,రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి నుకపెయ్యి సుధీర్ బాబు,జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు నేరుసు చిరంజీవి, జిల్లా అధికార ప్రతినిధి జాన్ గురునాథ్, రాష్ట్ర, జిల్లా,నగర, కార్యదర్శులు, దాసరి రమేష్, లంకలపల్లి గణేష్,అధ్యక్షులు, పైడి భీమేశ్వర రావు,జిజ్జువరపు విజయ నిర్మల, ఇనపనురి జగదీష్,డింపుల్,లుటుకుర్తి సుభాష్, భాస్కర్ల బాచి, స్టాలిన్, కొల్లిపాక సురేష్, ఘంటా సాయి ప్రదీప్,భోగిశెట్టి పార్వతి, ప్రత్తిపాటి తంబి, చిన్ని,మరడా అనిల్, బోగాది ప్రభాకర్, పల్లి శ్రీను,కొల్లిపర భగవాన్,పతినవలస రాజేష్,బాలాజీ,సునీల్ బండ్లమూడు సుజన్,కడలి పాండురంగ రావు, బుద్దలా రాము,యుగంధర్,గాజుల బాజీ,జనార్ధన్, సత్య దేవ్,వెంకటేష్,రావి నాని,రావి సునీత, కుప్పలా ఆంజనేయులు,తులసి వర్మ,మహ్మద్ రుభినా బేగం, సాయి, గౌస్, యేసుపదం, విజయలక్ష్మి, కుమారి, పార్వతి, శ్యామ్,పెట్ట ధనంజయ, బుద్దాల రాము , జగదీష్, రమేష్, బసవ,సత్యనారాయణ, గణేష్, కోటి, మల్లిక్, స్వామి, తోటకూర కిషోర్, మెతర సురేష్,సురేంద్ర, పల్లి వెంకీ, ప్రసాద్,స్థానిక పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటర్ స్కూల్ ఇన్విటేషన్ స్పోర్ట్స్ మీట్ లో సత్తా చాటిన హీల్ విద్యార్థులు



ఆగిరిపల్లి,మేజర్ న్యూస్: ఈనెల 11వ తేదీ విజయవాడ సిద్ధార్థ స్కూల్లో జరిగిన ఇంటర్ స్కూల్ ఇన్విటేషన్ స్పోర్ట్స్ మేట్ లో మండలపరిధి తోటపల్లి గ్రామంలో హీల్ స్కూల్ విద్యార్థులు అథ్లెటిక్స్ పోటీల్లో పలు పతకాలు సాధించారని బుధవారం ప్రిన్సిపాల్ యలమంచిలి లతా చౌదరి తెలిపారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వంద మీటర్ల పరుగు పందెంలో విహేమంత్ కుమార్ మొదటి స్థానం, 200 మీటర్ల పరుగు పందెంలో జి.సంజన, టి.కిరణ్ కుమార్ లు మొదటి స్థానం సాధించగా, 400 మీటర్ల పరుగు పందెంలో కె.శ్రావణ్ మొదటి స్థానం, లాంగ్ జంప్ లో భేస్సీచందన మొదటి స్థానం సాధించారని, 800 మీటర్ల పరుగు పందెంలో బి.పవన్ కుమార్, జి.సంజన మొదటి స్థానం సాధించారని తెలిపారు. జావలిన్ త్రో లో కె.బన్ను రెండవ స్థానం సాధించగా,800 మీటర్ల పరుగు పందెంలో దీవెనకుమార్ మూడో స్థానం సాధించగా,షాట్ పుట్ లో షేక్.సుభాని మూడో స్థానం, డిస్కస్ త్రో లో సాయి దీక్షిత్ మూడో స్థానం, లాంగ్ జంప్ లో హేమంత్ కుమార్ మూడో స్థానం సాధించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో హీల్ వ్యవస్థాపక అధ్యక్షులు డా.సత్య ప్రసాద్, సీఈఓ కూరపాటి అజయ్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ ఎం.హరీష్, పిఈటిలు నాగరాజు, శ్రీనివాస్ రెడ్డి, జెట్టీ, మహిత ,టీచింగ్,నాన్ టీచింగ్ సిబ్బంది తదితరులు విద్యార్థులను అభినందించారు.

## నేడు టిడిపి అనుబంధ కమిటీల ప్రమాణ స్వీకారం



నరసాపురం,మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు ప్రమాణ స్వీకారం ఏర్పాటు చేసినట్లు నియోజకవర్గ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు తెలిపారు. గురువారం ఉదయం 9 గంటలకు స్థానిక తెల్లగా కళ్యాణ్ మండపంలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని రామరాజు కోరారు.

## పంచాయతీల అభివృద్ధికి యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలి



పెనుమంట్ర,మేజర్ న్యూస్ : గ్రామ పంచాయతీల అభివృద్ధికి సర్పంచ్, సభ్యులు, కార్యదర్శులు కలిసి యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలని ఎంపీడిఓ ఎన్ఎన్విఎల్ జె కృష్ణ మూర్తి కోరారు.

బుధవారం మండల పరిషత్ మీటింగ్ హాల్లో జరిగిన సర్పంచ్ కార్యదర్శుల రెండు రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆయన కోర్సు డైరెక్టర్గా పలు సూచనలు చేశారు.గ్రామాల్లో ఉన్న వనరులు గుర్తించి,వాటిని అభివృద్ధి చేయడం ద్వారా పంచాయతీలకు ఆదాయం వచ్చేలా చేయాలని మండల కార్య నిర్వహణా అధికారి జి.శ్రీదేవి అన్నారు.ఈ శిక్షణ కార్యక్రమం లో డిప్యూటీ ఎంపీడిఓ, ఈఓపి ఆర్డీ వల్లభు రాంబాబు,కోర్సు రీసోర్స్ పర్సన్ వి.జ్ఞాన పవన్, ఎం ఈ ఓ 2 ఉంగరాల నాగేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యను పరిష్కరిస్తాం : విద్యుత్ శాఖ ఏడి మధు



కొయ్యలగూడెం ,మేజర్ న్యూస్ బోడిగూడెం గ్రామపంచాయతీ పరిధి లో ఉన్నటువంటి అంకాల గూడెం కొత్తపేటలో గత కొంతకాలం నుంచి నివసిస్తున్నటువంటి కోడిగుడ్ల దుర్గయ్య వారి వీధిలో విద్యుత్ స్తంభాలు లేకపోవడంతో కర్రల సదుపాయంతో స్తంభాలుగా ఏర్పాటు చేసుకుని విద్యుత్ వినియోగాన్ని ఉపయోగించుకుంటున్నారని ,అక్కడ ప్రజలు విద్యుత్ సదుపాయం లేక అనేక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని మాజీ ఎంపీటీసీ రాజారత్నం అన్నారు ఈ సందర్భంగా రాజారత్నం మాట్లాడుతూ వర్షాకాలం వచ్చిందంటే చాలు స్తంభాలుగా ఏర్పాటు చేసుకున్న కర్రలు ఇరిగి విద్యుత్ లేక రేయింబవళ్లు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు. రాత్రి వేళలో దోమలు ,పాముల బెడద అధికంగా ఉండేదని తెలిపారు.

సమస్యను రాజారత్నం విద్యుత్ శాఖ ఏడి మధు,ఏఈ రామారావుకి తెలపగా తోటి సిబ్బంది ఆ ప్రాంతాన్ని పరిపాలించి ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని సమస్యను పరిష్కరించే దిశగా ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు..

# టిడిపికి కార్యకర్తలే బలం బలగం



– పార్టీ కమిటీల ప్రమాణ స్వీకారంలో పితాని వెంకట్

పెనుమంట్ర,మేజర్న్యూస్ : తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం, బలగమని క్రమశిక్షణ కలిగిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఆచంట ఎమ్మెల్యే పితాని తనయుడు పితాని వెంకట్ అన్నారు. బుధవారం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు,రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు సూచనల మేరకు పండుగ వాతావరణంలో మార్టేరు వేణుగోపాల ఆడిటోరియం నందు మండల,క్లస్టర్,యూనిట్ ఇన్చార్జ్, గ్రామ బూత్ కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అనంతరం మండల, క్లస్టర్, యూనిట్ ఇన్చార్జ్,గ్రామ, బూత్ కమిటీల చేత ప్రమాణ స్వీకారం చేయించారు.ఈసందర్భంగా వెంకట్ మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు నాయకులకు పార్టీలో సముచిత స్థానం కల్పించడంలో తెలుగుదేశం ముందుంటుందని తెలిపారు.

కార్యకర్తలే పార్టీకి బలమని వారే నిజమైన సైనికులన్నారు.ఈ కార్యక్రమంలో ఆచంట నియోజకవర్గ పరిశీలకులు రుద్రరాజు వెంకట రామరాజు, ఆచంట జడ్పిటిసి ఉప్పలపాటి సురేష్ బాబు,ఎస్.కె జిన్నా అలీ,వెలగల బుల్లి రామిరెడ్డి ,చింతపల్లి రామకృష్ణ ,కర్రి అచ్చుత రామ రెడ్డి,నాలుగు మండలాల తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఖజానా సంచాలకులు మోహనరావుతో ఏపీ ఎన్జీవో నేతల భేటీ



మంగళగిరి/ఏలూరు,మేజర్ న్యూస్: గుంటూరు జిల్లా మంగళగిరి నిధి భవన్లో రాష్ట్ర ఖజానా సంచాలకులు యన్.మోహన రావును రాష్ట్ర ఏపీ ఎన్జీవో సంఘం అధ్యక్షుడు విద్యా సాగర్, ప్రధాన కార్యదర్శి డివి రమణ,ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాస్ కలిశారు. ఉద్యోగులకు రావలసిన పెండింగ్ బిల్స్ త్వరితగతిన ఇప్పించాలని రాష్ట్ర ఏపీ ఎన్జీవో సంఘ నాయకులు కోరారు.

## ఆదాయ వనరుల పెంపుపై పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ



కామవరపుకోట, మేజర్న్యూస్: జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఆదేశాల ప్రకారం పంచాయతీలు సొంత ఆదాయ వనరులను పెంచుకునే కార్యక్రమంపై మండలంలోని గ్రామ పంచాయతీల కార్యదర్శులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.శ్రీనివాసులు,డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి యం.సరళకుమారి, పరిపాలనాధికారి యస్.యన్.బి సత్యవేణి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రైలు నుండి జారిపడి వ్యక్తి మృతి



ఏలూరు,మేజర్న్యూస్: ప్రయాణిస్తున్న రైలు నుండి ప్రమాదవశాత్తు జారిపడి వ్యక్తి మృతి చెందాడు. మాల్దా జిల్లాకు చెందిన సుదీప్ బోరో (30) వివేకా ఎక్స్ప్రెస్ రైల్లో తన స్వగ్రామానికి చెంగనూరు నుండి వెళుతున్నాడు. ఏలూరు రైల్వే పోలీస్ స్టేషన్ వద్దకు రైలు చేరుకునే సరికి అతను జారీ పడ్డాడు స్టేషన్ మాస్టర్ ఇచ్చిన సమాచారంతో రైల్వే పోలీసులు ఘటన స్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు. రైల్వే హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## శ్రీశ్రీశ్రీ బంగారు పాపమ్మతల్లి ఆలయం వద్ద వన భోజనాలు



జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ : మండలంలోని రాచన్న గూడెం గ్రామంలో చెరువుగట్టుపై కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ బంగారు పాపమ్మ తల్లి ఆలయం వద్ద కార్తీక మాసాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు చేసి వన భోజనాల కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్న సమారాధన కార్యక్రమానికి గ్రామస్తుల సహాయంతో ఆలయ కమిటీ వారు సర్పంచ్ సున్నం వరలక్ష్మి, నట్టే నరసింహారావు, అల్లి కిషోర్, నట్టే శ్రీను, ఆలుబోయిన సురేష్, సింగల దేవి బాలకృష్ణ ఆధ్వర్యంలో వన సమారాధన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ శ్రీ శ్రీ బంగారు పాపమ్మ తల్లి ఈ ప్రాంతంలో ఎంతో విశిష్టత కలిగిన అమ్మవారిగా ప్రసిద్ధి చుట్టుపక్కల ప్రాంతాల వారు వ్యవసాయం చేసే సమయంలో అమ్మవారిని మొక్కుకొని వ్యవసాయ పనులు ప్రారంభిస్తారని అనంతరం పంట చేతికి రాగానే అమ్మకు నైవేద్యాలు సమర్పిస్తామని అన్నారు .ఈ కార్తీక మాసంలోను వన సమారాధన చేయడం అమ్మవారి ఆశీస్సులు గ్రామంలోని ప్రజలకు కలిగి ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నట్లు వెల్లడించారు.

# జంగారెడ్డిగూడెం అభివృద్ధికి కమిటీ ఏర్పాటు అవసరం



- కుల మత రహిత వన సమారాధనకు హాజరైన ప్రముఖులు
- సంధానకర్త సింగం శెట్టి సత్యరాజుకు అభినందన

**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్** : జంగారెడ్డిగూడెం ప్రాంత అభివృద్ధి కై అన్ని రాజకీయ పార్టీలు, ప్రముఖులు మీడియాతో కలిపి కమిటీ ఏర్పాటు చెయ్యాల్సిన అవసరంఎంతైనా ఉందని స్థానిక జెడ్ పి టిసి పోల్నాటి బాబ్జి అన్నారు. ఒకప్పుడు సా ధారణ గ్రామం అయిన జంగారెడ్డిగూడెం కొద్ది కాలం లో గ్రేడ్.1 మున్సిపాలిటీస్థాయికి చేరుకొనున్నదని అయితే పట్టణంలో కనీస ప్రజా అవసరాలు మెరుగైన సదుపాయాలు కల్పనకు అభివృద్ధి కమిటీ అవస్యకత వున్నదని పేర్కొన్నారు. బుధవారం ఎస్ఆర్‌టివి అధినేత సింగంశెట్టి సత్య రాజ్ కుల మతాలకు అతీతంగా స్నేహితులకై ఏర్పాటు చేసిన వన సమారాధనకు పట్టణ ప్రముఖులు రాజకీయ వేత్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన గేట్‌టూ గెదర్‌లో ఏజెన్సీ మెట్ట ప్రాంతకూడలిగా వున్న జంగారెడ్డిగూడెంలో ప్రజా వసరాలు తీర్చడానికి అభివృద్ధి కమిటీఏర్పాటు అవస్యకతపై చర్చ జరిగింది. సీనియర్ జర్నలిస్ట్ కె ఎస్ శంకర్ రావు వ్యాఖ్యాతగా సుమారు రెండు గంటలపాటు నిర్వహించిన కార్యక్రమంలో జెడ్పిటిసి బాబ్జి అభివృద్ధి కమిటీ అవస్యకతను నొక్కి చెప్పారు. విద్యావేత్త డా. అలుగు ఆనందశేఖర్ భవిష్యత్ లో ఈ సెంటర్ జిల్లా కేంద్రం గా అభివృద్ధి అయ్యే అవకాశం ఉందని ఆశా భావం వ్యక్తం చేశారు. స్థానికబార్ అసోసియేషన్ అధ్యక్షుడు మూర్తి మాట్లాడుతూ కోర్టు భవనాలు మంజూరైనా నిధులులేమి వెంటాడు తోందని తెలిపారు. సీనియర్ అధ్యాపకుడు మర్రి వెంకటేశ్వరరావు జంగారెడ్డిగూడెం విద్యా కేంద్రంగా అభివృద్ధి చెందాలి అంటే యూనివర్సిటీ లేదా అధ్యయనకేంద్రం ఏర్పాటు అవసరం అన్నారు.

మాజీ సర్పంచ్ బుద్దాల సత్యనారాయణ ఎప్పటి నుండో పెండింగ్ లో వున్న రైల్వే లైన్ ఈ పట్టణం మీదుగా వెళితే మరింతగా అభివృద్ధి సాధ్యం అని తెలిపారు. వక్తలు భోగవల్లీ రత్నాజీ, బుట్టాయిగూడెం డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ మహేంద్ర రావు రైతు నాయకుడు ఘంటశాల గాంధీ సీనియర్ జర్నలిస్ట్ కె వి రమణ రావు, జెట్టి ఉమా, కొంచాడ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# సొంతింటి కల నెరవేరుస్తున్న కూటమి ప్రభుత్వం





- ఎన్టీఆర్ గృహాలను ప్రారంభించిన ఎమ్మెల్యే సొంగా రోషన్

**చింతలపూడి,మేజర్ న్యూస్** : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేదలకు మూడు లక్షల సొంతింటి కల కూటమి ప్రభుత్వం నెరవేరుస్తున్న సందర్భంగా చింతలపూడి నియోజకవర్గంలో పేదల గృహాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే రోషన్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే రోషన్ కుమార్ మాట్లాడుతూ 2014 నుంచి 2019 మధ్యలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిరుపేదలకు ఇల్లు అందించాలని ఉద్దేశంతో ఎన్టీఆర్ గృహాలను నిర్మించడం జరిగింది కానీ 2019లో గవర్నమెంట్ కోల్పోయిన తర్వాత ఎన్టీఆర్ గృహల నిర్మాణం పనులు ఆగిపోయాయని జగన్ మోహన్ రెడ్డి 2019లో గెలిచినా తరువాత జగన్ ప్రభుత్వం మళ్లీ ఎన్టీఆర్ గృహాల వైపు చూసిన దాఖలాలు లేవని మళ్లీ కూటమి ప్రభుత్వం తిరిగి 2024 లో మన అందరి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ గృహ నిర్మాణ శాఖ మంత్రి పార్థసారథి సారథ్యంలో కూటమి ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలిచి మూడు లక్షల ఎన్టీఆర్ గృహాలను లబ్ధిదారులకు అందించడం శుభపరిణామం అని. కూటమి ప్రభుత్వం పేదల పట్ల అంకిత భావంతో పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి లబ్ధిదారులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు కూటమి నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు..

# రాష్ట్రంలో రాజ్యాంగ బద్ధమైన పరిపాలన లేదు





- గంపగుత్తగా తాకట్టు పెట్టేందుకు కుట్ర
: మాజీ ఎమ్మెల్యే బాలరాజు

**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో రాజ్యాంగ బద్ధమైన పరిపాలన జరగడం లేదు. ప్రభుత్వ మెడికల్ కాలేజీ లను గంపగుత్తగా అంగట్లో వస్తువుల ముఖ్యమంత్రి చంద్రబాబు తాకట్టు పెట్టారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు ఆవేదన వ్యక్తం చేశారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నిరసన ప్రదర్శన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు మాట్లాడుతూ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేస్తే బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువుకు దూరం అవుతారని అన్నారు. కుట్రపూరితంగా మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేస్తే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని రద్దు చేస్తామని తెలియజేశారు. ప్రైవేటీకరణ చేసే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని ఆయన సూచించారు. కూటమి ప్రభుత్వం యొక్క ప్రజా వ్యతిరేక విధానాలను వైద్య కళాశాలలను ప్రైవేటీకరణను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగాఈ ర్యాలీ ప్రదర్శన కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలియజేశారు. అలాగే కోటి సంతకాల ఉద్యమం ఉవ్వెత్తున జరుగుతుందని తెలియజేశారు. రాష్ట్రంలో 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారని ఆయన తెలియజేశారు. అనంతరం తహసిల్దార్ చలపతిరావుకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరేటి సత్యనారాయణ, మండల కన్వీనర్ అల్లూరి రత్నాజీ, వైస్ ఎంపీపీ గుగులోతు మోహనరావు,బానోతు కృష్ణ, తాళ్లూరి ప్రసాద్, నక్క శివాజీ, బాలు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# పిపిపితో మెరుగైన వైద్యసేవలే తమ లక్ష్యం

- శాసనసభ్యులు చిర్రి బాలరాజు వెల్లడి



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్** : పిపి పద్ధతిలో ఆసుపత్రులను మెడికల్ కాలేజీలుగా అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పోలవరం శాసనసభ్యులు చిర్రిబాలరాజు తెలిపారు. బుధవారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొంటూ మెడికల్ కాలేజీలు, ఆసుపత్రులను ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేయడానికి ప్రైవేట్ సంస్థలకు లీజు విధానంలో ఇవ్వడం ద్వారా వైద్య సేవల నాణ్యత పెరగడంతో పాటు పేదలకు నాణ్యమైన వైద్యం చేరువ అవుతుందని అన్నారు. గతంలో అనేక పథకాలకు ఈ విధానాన్ని ఉపయోగించి మంచి ఫలితాలను పొందినట్లు గుర్తు చేశారు. ఇలాంటి ప్రజాహిత చర్యలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ రాజకీయ ప్రయోజనాల కోసం నిరాధార ఆరోపణలు చేస్తూ ర్యాలీలు, ధర్నాలు నిర్వహించడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ఈ ప్రయత్నాలను ప్రజలు గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభుత్వం ప్రజల అవసరాలకు అనుగుణంగా కార్యక్రమాలను రూపొందించి అభివృద్ధి బాటలో పయనిస్తుందని ప్రభుత్వానికి ప్రజలంతా సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# న్యాయవాదుల సంక్షేమానికి కృషి

- బార్ కౌన్సిల్ అభ్యర్థి అరిగెల శివరామ ప్రసాద్



**నరసాపురం ,మేజర్‌న్యూస్:** బార్ కౌన్సిల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా అరిగల శివరామ ప్రసాద్ (రాజా) బుధవారం పాలకొల్లు, నరసాపురం బార్‌అసోసియేషన్‌లను సందర్శించారు. ఈ సందర్భంగా సీనియర్ అద్వకేట్లు సొడదాసి శ్రీధర్, దొంగ సుబ్రహ్మణ్యం,జీ.పి.సుదర్శన రావు,పాలకొల్లుబార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.వి.వి.ఎస్.వి.ప్రసాద్,అద్వకేట్లు భావన సునీల్, మేడిది శ్రీమంత్,జాన్‌కెనడి,పుల్లజీతదితరులు పాల్గొన్నారు. నరసాపురంలో మాట్లాడిన అరిగల శివరామ ప్రసాద్ న్యాయ వాదుల సంక్షేమంకోసం హెల్త్ కార్డులు,సంక్షేమ నిధులు, అవసరమైన సదుపాయాలు అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. న్యాయవాదులున్యాయ వ్యవస్థకు మూలస్తంభాలు. వారి ఆరోగ్యం,భద్రత భవిష్యత్తు కోసం బార్ కౌన్సిల్ దృఢంగా పనిచేయాలి. నేను గెలిచిన వెంటనే న్యాయవాదుల సంక్షేమ కార్యక్రమాలకు ప్రత్యేకప్రాధాన్యం ఇస్తాను,అన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న న్యాయవాదులు అరిగల శివరామ ప్రసాద్ (రాజా)కి తమ పూర్తి మద్దతు ప్రకటించారు.

# అయ్యప్ప స్వామి వారి దేవస్థానంలో 42వ రోజు భిక్ష



**జంగారెడ్డిగూడెం ,మేజర్‌న్యూస్:** మండలంలోని గుర్వాయి గూడెంలో శ్రీ హరి హర సుత అయ్యప్ప స్వామి వారి దేవ స్థానంలో బుధవారం 42వ రోజు భిక్ష దాతలుగా స్థానిక వాస్తవ్యులు పోలిరెడ్డి వెంకట సత్య నారాయణ,వెంకట నాగమణి, సింగంశెట్టి వేణుగోపాలకృష్ణ,సత్య కుసుమ,కొండగూడెం గ్రామానికి చెందిన పెసర గంటి కిషోర్ స్వామి, కనకదుర్గ,పోతేపల్లికి చెందిన మైనం రామకృష్ణ స్వామి శిరీష,రామచంద్రపురం వాస్తవ్యులు కొండ్రెడ్డి సోమరాజు, విశాలాక్షి దంపతులు వ్యవహరించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టుప్రెసిడెంట్ చిన్నివాసు స్వామి, కోశాధికారి కూనా పార్వతి,రొక్కం కృష్ణారావు,బాకీ శ్రీనివాస్ రెడ్డి,కొల్లెపార కృష్ణారావు, నెక్కలపూడి సూర్యచంద్రరావు వచ్చిన భక్తులకు సదుపాయాలు కల్పించారని అయ్యప్ప చారిటబుల్ ట్రస్ట్ వారు తెలిపారు.

# కామవరపుకోటలో హోరెత్తిన వైసీపీ నిరసన





**– మెడికల్ కాలేజ్‌ల పీపీపీపై విజయరాజు,సునీల్ ధ్వజం**
**– తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేత**

**కామవరపుకోట, మేజర్‌న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా మెడికల్ కాలేజ్‌ల ప్రైవేటీకరణ నిరసిస్తూ వైసీపీ చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా బుధవారం మండల కేంద్రంలో వైసీపీ నియోజకవర్గ స్థాయి నాయకులు,కార్యకర్తలతో చేపట్టిన కార్యక్రమానికి స్పందన లభించింది. కామవరపుకోట మండల వైసీపీ అధ్యక్షులు రాయంకుల సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో చింతలపూడి నియోజకవర్గ వైసీపీ కన్వీనర్ కంభం విజయరాజు,ఏలూరు లోక్‌సభ ఇంచార్జ్ కారుమూరి సునీల్ కుమార్ పాల్గొన్నారు. అదే టైంలో మండలి ఛైర్మన్ కొయ్యే మేషేన్‌రాజు అక్కడకు రావడంతో వైసీపీ నాయకులు ఆయనను కలిశారు. ముందుగా స్థానిక చౌతనా సెంటర్‌కు నియోజకవర్గంలోని నాలుగు మండలాలు, నగర పంచాయతీ,మున్సిపాల్టీ నుంచి కార్లు, బైక్‌లపై భారీగా నాయకులు తరలివచ్చారు.అక్కడ నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీగా తహసీల్దార్ ఆఫీసు వరకు వచ్చారు. అయితే ప్రధాన రహదారి మీదే పోలీసులు వైసీపీ నాయకులు, కార్యకర్తలను అడ్డుకున్నారు. తహసీల్దార్ ఆఫీసు లోపలకు పరిమిత సంఖ్యలో ప్రధాన నాయకులను అనుమతించడంతో వీరు కార్యాలయంలో అధికారులకు వినపతిపత్రం అందజేశారు. భారీ జన సమీకరణతో ప్రోగ్రామ్ సక్సెస్ చేసిన మండల వైసీపీ అధ్యక్షులు రాయంకుల సత్యనారాయణను విజయరాజు, సునీల్ అభినందించారు.

**–పేదవాడిడాక్టర్ కలనెరవేరదు : విజయరాజు –** అనంతరం విజయరాజు మాట్లాడుతూ మెడికల్ కాలేజ్‌లు ప్రైవేటీ కరణ చేస్తే పెదవాడికి డాక్టర్ అయ్యే కల నెరవేరదు అని.. పేదవాడికి నాణ్యమైన వైద్యం కూడా అందదన్నారు. చంద్రబాబు వేల కోట్ల ప్రభుత్వ ఆస్తిని తన బంధుగణానికి కట్టబెడుతున్నారని విమర్శించారు. ఈ ప్రైవేటీకరణ కూటమి ప్రభుత్వ దుర్మార్గపు పాలనకు నిదర్శనం అని ధ్వజమెత్తారు. జగన్ పాలన ఆదర్శంగా తీసుకుని చంద్రబాబు పాలన చేయాలన్నారు.

**– పీపీపీ ఒక బూటకం : కారుమూరి సునీల్‌కుమార్ –**గత ఐదేళ్లలో జగన్ ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రైవేటు కాలేజీలను పీపీపీ పేరుతో వారి మనుష్యులకు కట్టబెట్టేలా .. వారు దోచుకునేందుకు బాబు ప్లాన్ చేశారు. దీని వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులకు డాక్టర్ అవ్వాలనే కల నెరవేరదు. కడప మెడికల్ కాలేజ్ ప్రారంభానికి సిద్ధంగా ఉన్నా అక్కడ ఎక్విప్‌మెంట్ తరలిస్తున్నారు. కూటమి పాలన అంతా రివర్స్‌లో వెళుతోంది. ప్రజలకు మంచిచేసే పనులు జగన్ ప్రభుత్వం చేస్తే... ప్రజలను కష్టపెట్టే పనులు కూటమి ప్రభుత్వం చేస్తోంది.**– పేదవాళ్లు డాక్టర్ అవ్వకూడదా ? చంద్రబాబుకు సరితారెడ్డి ప్రశ్న –**కూటమి నాయకులు ప్రతిది ప్రైవేటీకరణ చేస్తున్నారు. పీపీపీ విధానంతో పేదవాళ్లు డాక్టర్ కాకూడదు అన్నదే చంద్రబాబు ఉద్దేశమా ? అని జిల్లా వైసీపీ మహిళా అధ్యక్షురాలు సరితా విజయ్ భాస్కర్‌రెడ్డి ప్రశ్నించారు. ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నించిన వారిని ఇబ్బంది పెడుతూ వాక్ స్వాతంత్ర్యపు హక్కును కూడా కాలరాస్తున్నారు.**– పోలీసుల భారీ బందోబస్తు –**నియోజకవర్గ స్థాయి ర్యాలీ కావడంతో పోలీసులు ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు తలెత్తుకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.జంగారెడ్డిగూడెం సీఐసుభాష్, కామవరపుకోట ఎస్సై చెన్నారావు, ధర్మాజీగూడెం ఎస్సైవెంకన్న ఆధ్వర్యంలో ఎక్కడికక్కడ భారీగా పోలీసులను మోహరిం చారు.కార్య క్రమంలో మాజీ ఏఎంసీ ఛైర్మన్ జగ్గవరపు జానకీరెడ్డి,లింగ పాలెం మండల వైసీపీ అధ్యక్షులు అన్నపనేనిశాంతారావు, నియోజకవర్గపార్టీ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేత ప్రసాదరావుకు మండలి ఛైర్మన్ మోషేన్‌రాజు పరామర్శ



**కామవరపుకోట,మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన కామవరపుకోటకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఎంబీజేఆర్ ప్రసాదరావును (మంకెనపల్లి కరణం) బుధవారం ఆంధ్రప్రదేశ్ శాసన మండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు పరామర్శించారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో ఉన్న ఆయనను మోషేన్‌రాజు ఆయన స్వగృహానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.

ఇద్దరూ గతంలో కాంగ్రెస్‌లో కలిసి పనిచేయడంతో నాటి అనుభవాలు గుర్తు చేసుకున్నారు. మోషేన్‌రాజు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు, ప్రసాదరావు ఉపాధ్యక్షుడిగా ఉన్నారు.

# కార్యకర్తల కృషి, పట్టుదల, త్యాగం ఎంతో గొప్పది





**– టిడిపి నూతన కమిటీల ప్రమాణస్వీకారంలో ఎమ్మెల్యే చింతమనేని**

**పెదవేగి ,మేజర్ న్యూస్ :**తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కృషి, పట్టుదల, త్యాగం ఎంతో గొప్పవని, వారి సంక్షేమానికి, తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు.కార్యకర్తలే తెలుగుదేశం పార్టీలో నాయకులకు తొలి ప్రాధాన్యతని, నూతన కమిటీల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీని నియోజకవర్గ పరిధిలో క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు ఐకమత్యంగా కృషి చేయాలని చింతమనేని ప్రభాకర్ టిడిపి శ్రేణులకు సూచించారు.తెలుగుదేశం పార్టీ దెందులూరు నియోజకవర్గ నూతన కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమంచింతమనేని ప్రభాకర్ అధ్యక్షతన బుధవారం సాయంత్రం కార్యకర్తల కోలాహలం నడుమ ఆద్యంతం ఉత్సాహభరితంగా జరిగింది.దెందులూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మండల స్థాయి, క్లస్టర్ స్థాయి, యూనిట్ స్థాయి, గ్రామస్థాయి, బూత్ స్థాయి నూతన కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమం పెదవేగి మండలం దుగ్గిరాలలోని జీకే కన్వెన్షన్ హాల్లో బుధవారం సాయంత్రం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న నియోజకవర్గ పరిశీలకులు చెన్నుపాటి గాంధీతో కలిసి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ నూతన కమిటీలతో ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు.

కార్యక్రమంలో ముందుగా తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.. అనంతరం 'మా తెలుగుతల్లి' గీతాన్ని ఆలపించి , నూతన కమిటీల నియామక సందర్భ ంగా ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజ కవర్గ పరిశీలకులు చెన్నుపాటి గాంధీ మాట్లాడుతూ "పార్టీకి మొదటి నుంచి జెండా మోసిన ప్రతి కార్యకర్తకు ధన్యవాదాలు తెలియజేస్తున్నా మని, కష్టపడి పనిచేసి నియోజకవర్గంలో చింతమనేని ప్రభాకర్ నాయకత్వంలో నియోజకవర్గ ,రాష్ట్ర అభివృద్ధికి పేద ప్రజల సంక్షేమానికి మరింతగా కృషి చేయాలని సూచించారు.

## పారిజాత గిరి ట్రస్ట్ బోర్డు చైర్మన్‌గా అల్లూరి రామకృష్ణ



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** జంగారెడ్డిగూడెం గోకుల తిరుమల పారిజాత గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంకు ట్రస్ట్ బోర్డు చైర్మన్‌గా అల్లూరి రామకృష్ణను రాష్ట్ర దేవాదాయ ధర్మా దాయ శాఖ వారు నియమించారు ట్రస్ట్ బోర్డు మెంబర్లుగా కన్నా కృష్ణ వడిగళ్ల కుమారి ఆరేపల్లి నాని కొప్పుల నాగ సురేంద్ర అన్నప్ర గడ వీర రాఘవులు మాదిగని ప్రియాంక ముప్పిడి భాను సత్యవాడ దివ్య ప్రసన్న దండు భవాని వెంకటలక్ష్మి మధ్యప్రసాద్‌లను మొత్తం 11 మందిని నియమించారు వీరిలో బిసి ఓసిల నుండి నలుగురు బీసీల నుండి ఐదుగురు ఎస్సీల నుండి ఒకరు ఎస్టీల నుండి ఒకరు నియమితులయ్యారు. వీరిలో మద్ది ప్రసాద్, మినహా మిగిలిన 10 మంది తెలుగుదేశం పార్టీకి చెందిన వారే కావడం విశేషం. మద్ది ప్రసాద్ మాత్రమే జనసేన పార్టీ నుండి ఎంపిక య్యారు. ప్రప్రథమంగా నాయి బ్రాహ్మణుల నుండి సత్యవాడ దివ్య ప్రసన్నకు పదవి దక్కింది.నూతన ట్రస్ట్ బోర్డు కార్యవర్గం రెండు మూడు రోజుల్లో ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయనున్నమని ట్రస్ట్ చైర్మన్ అల్లూరి రామకృష్ణ బుధవారం సూర్య డివిజన్ ప్రతినిధికి తెలిపారు.

## 10 పరీక్ష కేంద్రాలను పరిశీలించిన అసిస్టెంట్ కమిషనర్



**కుక్కునూరు,మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో 2026 సంవత్సరంలో జరగబోయే కామన్ పరీక్షలకు పరీక్ష కేంద్రాలను ముందస్తుగా పరిశీలించిన అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎగ్జామినేషన్ బ్రాంచ్ ఏలూరు అధికారి ఆశ పరిశీలించారు.ఈ విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్షలకు ముందస్తుగా ఏర్పాట్లు పరిశీలించేందుకు కేజీబీవీ, హై స్కూల్‌లో రెండు సెంటర్లు నుచూశారు విద్యార్థులకు పరీక్ష కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కామన్ పరీక్షలకు సిద్ధపడే విద్యార్థులకు మంచి విద్యా ప్రమాణాలు పెంపొందించాలని విద్యాలో వెనకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సూచించారు అలాగే ప్రతి విద్యార్థికి ఆపార్ క్రియేషన్ 100 శాతం పూర్తి చేయాలి నీ తెలియ జేశారు 100 శాతం రాబోయే పదో తరగతి పరీక్షలు యందు ఉత్తీర్ణత, విజయ కేతనం మెటీరియల్ ద్వారా వెనక బడిన విద్యార్థుల ప్రత్యేక తరగతులు ద్వారా అందరు ఉత్తీర్ణత సాధించాలని ప్రధాన ఉపాధ్యాయులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కొయ్యల గూడెం డిప్యూటీ డిఈఓ రామన్న దొర మండల విద్యాశాఖ అధికారులు కృష్ణ ప్రసాద్,గిరి భగవాన్ దాస్, జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే రోషన్ కుమార్ పరామర్శ





**లింగపాలెం,మేజర్ న్యూస్:** లింగపాలెం మండలం అయ్యపరాజుగూడెం గ్రామంలో ఇటీవల ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాదానికి గురై ఆకస్మిక మరణం పొందిన వీరంకి ప్రవీణ్ బాబు కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు స్థానిక శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ ప్రగాడ సానుభూతి ని తెలిపారు. ప్రవీణ్ బాబు చిత్ర పటానికి పుష్పాలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు, అలాగే ఇదే గ్రామం లో మరణించిన చిట్టిమాది సుబ్బారావు కుటుంబాన్ని పరామర్శించి తన ప్రఘాడసానుభూతి ని తెలియజేసారు,ఈ కార్యక్రమంలో శాసన సభ్యుల వెంట నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.